క్లుప్తంగా

సద్వినియోగం చేసుకోండి

మణుగూరుటౌన్: సింగరేణి ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని పోలీసుశాఖలో మంచి ఉద్యోగం సంపాదించాలని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. మంగళవారం మణుగూరు ఏరియాలో ఇటీవల పోలీస్ శాఖ ఉద్యోగాలకు 3 నెలలు శరీరధారుఢ్య శిక్షణ పొంది తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ నిర్వహించిన రిక్రూట్‌మెంట్‌లో క్వాలీపై అయిన వారికి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ లాభాలతోపాటు పరిసర ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేస్తోందని, అందులో భాగంగానే అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించిన శిక్షణ ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజెంట్ కేపీయాజీ జి.నాగేశ్వరరావు, డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, గుర్తింపు సంఘం నేత వి ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, బానోత్ కృష్ణ, వీరభద్రుడు, స్పోర్ట్సు సూపర్‌వైజర్ జాన్ వెస్లీలు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి

ములకలపల్లి: ఐసీడీఎస్ సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని దమ్మపేట క్లస్టర్ సీడీపీఓ వి.జ్యోతి సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన క్లస్టర్ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు నూతనంగా పంపిణీ జరిగిన మిల్లెట్‌ఫుడ్‌ను ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఫుడ్‌ప్యాకెట్లను వారానికి రెండుసార్లు గర్భిణులు, బాలింతలు, 3 నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులకు అందజేయనున్నట్లు సీడీపీఓ తెలిపారు. సూపర్‌వైజర్లు నాగమణి, సామ్రాజ్యం, మాధవి, జ్ఞానసుందరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భద్రాచలం డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విద్యార్థులకు నులిపురుగుల నివారణ, అల్బెండజోల్ మాత్రల ఉపయోగం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నర్సాపురం మెడికల్ ఆఫీసర్ నిశాంత్, హెచ్ఈఓ వీసల కృష్ణ, కంభాలపాడు సబ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చర్ల: మండలంలోని గన్నవరంకాలనీలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి 'మేమున్నాం సహాయక కమిటీ'ఆర్థిక సాయం అందించింది. కమిటీ చైర్మన్ నీలి ప్రకాశ్ నేతృత్వంలో కమిటీ సభ్యుల వద్ద నుంచి సేకరించిన రూ.10 వేల నగదును బాధితుడు ఇర్పా ప్రశాంత్‌కు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చింతా నాగబాబు, దొడ్డి తాతారావు, తాండవ రాయుడు, గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డా ప్రభుదాసు, కెఎస్‌కె.మురళీధర్‌నాయుడు, పూనెం ప్రసాద్, ఇర్పవడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' కలయిక

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం కలుసుకుని సందడి చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 1991–1992 వరకు కలిసి చదివిన విద్యార్థులు ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా జాతరలో కలుసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. హుస్సేన్ అహ్మద్, మొసలి, రాంబాబు, బోర, గండి రెడ్డి, నక్క, సత్యనారాయణ, పిలక, నాగేశ్వర్, ప్రవీణ్, పరిమళ రాజు పీర్ల రెడ్డి, ప్రసాద్, నాగేశ్వరి, సౌజన్య, అంజలి, దుర్గాబాయి, సుష్మ, శ్రీలక్ష్మి, రాధిక పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ఈ నెల 17 నుంచి జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను జూలూరుపాడు సీఐ వసంతకుమార్ మంగళవారం పరిశీలించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించి, తగిన ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయంలో క్యూ లైన్‌లు ఏర్పాటు చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎస్సై షాహీన, హెడ్‌కానిస్టేబుల్ పుల్లారావు, పోలీసు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. కాగా, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై షాహీన శివాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

బీజేపీ ప్రచారం

మణుగూరుటౌన్: ప్రజాగోస– బీజేపీ భరోసా కార్యక్రమం మంగళవారం మణుగూరు మండల పరిధిలోని పరిధిలోని బాంబేకాలనీ, కూనవరం, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జంపన సీతారామరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కుంజా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పల్లపు కిషోర్‌బాబు, నాయకులు మీసాల దుర్గారావు, మందపాటి మురళీమోహన్‌రాజు, పాయం అఖిల్, శివకృష్ణలు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా 'ఈ-శ్రామ్'

- అసంఘటిత రంగంలోని వారికి ప్రయోజనం
- ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల ఉచిత బీమా
- అంగవైకల్యానికి రూ.లక్ష సాయం
- కేంద్ర ప్రభుత్వ ఇతర పథకాలకు అర్హత



ఈ-శ్రామ్ కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

భద్రాచలంటౌన్: దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు ప్రత్యేక డేటా బేస్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రామ్ వెబ్ పోర్టల్‌ను గత ఏడాది ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ పరంగా ప్రయోజనాలను కల్పించనుంది. ప్రమాదవశాత్తు మరణించే వారికి, శాశ్వతంగా అంగవైకల్యం పొందిన వారికి రూ.2 లక్షల బీమా సహాయాన్ని అందించడంతో పాటు అంగవైకల్యం పొందిన వారికి రూ.1లక్ష సహాయాన్ని అందించనున్నారు. ఇతర అనేక ప్రయోజనాలు కూడా కల్పిస్తున్నారు. ఈ-శ్రామ్ వెబ్ పోర్టల్ ద్వారా ఎలాంటి రుసుము చెల్లించకుండానే ఉచితంగా రిజిస్టర్ చేసుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ కల్పించింది. కార్మికులు రిజిస్టర్ చేసుకునేందుకు ఎటువంటి గడువు లేకుండా నిరంతరం కొనసాగుతోంది. దేశ వ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులందరికీ అందులో నమోదు చేయడమే లక్ష్యంగా కార్మిక సంక్షేమశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

అసంఘటిత కార్మికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వద్ద ఇప్పటి వరకు సరైన వివరాలు లేవు. దీని ఫలితంగా ఇటీవల కరోనా సమయంలో వారికి సరైన సమాచారం అందలేదు. ప్రస్తుతం కార్మికులు పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని సేకరించాలని నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేకంగా ఈ-శ్రామ్ పోర్టల్‌ను రూపొందించారు. దీంతో భవిష్యత్‌లో ఎలాంటి విపత్తులు ఎదురైనా కార్మికులకు సహాయం చేసేందుకు వీలు కలుగుతుంది. అసంఘటిత రంగంలో కార్మికులై ఉండి 16 నుంచి 59 సంవత్సరాలలోపు వయసున్న చేరవచ్చు.

నమోదు ప్రక్రియ ఇలా..

కిమన్ సర్వీస్ సెంటర్లు, మీ సేవ, ఇంటర్నెట్ సెంటర్లలో ఈ-శ్రామ్ కోసం నమోదు చేసుకోవాలి. వెంటనే యాప్ యూఏఎన్‌తో కూడిన ఈ-శ్రామ్ కార్డును జారీ చేస్తారు. ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబరు, బ్యాంకు ఖాతా వివరాలను పోర్టర్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు భద్రాచలం డివిజన్‌లో సుమారు 12 వేల మందికి పైగా కార్మికులకు ఈ-శ్రామ్ కార్డులను అందించినట్లు తెలుస్తోంది.

ప్రయోజనాలు ఎన్నో..

ఈ-శ్రామ్ చేరిన ప్రతి కార్మికుడికీ 12 అంకెల ప్రత్యేక గుర్తింపు నంబర్ (యూనివర్సల్ అకౌంట్ నంబర్ -యూఏఎన్) ఇస్తారు. నమోదు చేసుకున్న కార్మికుడికి సంవత్సరం పాటు పధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా రూ.2లక్షల ప్రమాద బీమా, అంగవైకల్యం బీమా ఉచితంగా అందజేస్తారు. అసంఘటిత కార్మికులకు అమలు చేసే పథకాలకు ఈ సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు. దీంతో పాటు వలస కార్మికులను గుర్తించి వారికి ఉపాధి కల్పించేందుకు పరిశీలిస్తారు.

అర్హులు వీరే..

వ్యవసాయ అనుబంధ విభాగాల్లో ఉపాధి పొందుతున్న చిన్న, సన్న కారు రైతులు, కూలీలు, ఉద్యానవనాలు, పాడిపరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వారు అర్హులు. అదే విధంగా భవన నిర్మాణ, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక, సున్నం బట్టీల్లో పని చేస్తున్న వారు, కాంక్రీట్ మిక్సర్లలోని కార్మికులకు, టైలరింగ్, డ్రైవింగ్, వివిధ కుల వృత్తులతో పని చేస్తున్న వారు, వీధి వ్యాపారులు, దుకాణాల్లో పని చేస్తున్న వారు, మత్స్యకారులు అర్హులు. అయితే, ఆదాయ పన్ను చెల్లించే వారు, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు పొందుతున్న వాళ్లు ఈ పథకానికి అర్హులు కాదు. వీరు దరఖాస్తు చేసుకోలేరు. జిల్లాలోని ఆయా మండలాల్లో అధికారులు కార్మికులకు అవగాహన కల్పిస్తున్నారు.

స్పందన బాగుంది

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రామ్ పథకానికి స్పందన బాగుంది. అసంఘటిత రంగంలోని కార్మికులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. అన్ని రంగాల కామన్ సెంటర్లలో వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ కార్డుతో ప్రభుత్వం అందించే అన్ని రకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది.

– బి.రవి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, భద్రాచలం

సంక్షేమ భవనానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ నరసింహారావు, ఏరియా సింగరేణి అధికారులు

మణుగూరురూరల్: పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండలంలో సింగరేణి సీఎస్ఆర్ రూ.50 లక్షలతో నిర్మించబోయే మణుగూరు మున్నూరుకాపు సంక్షేమ భవనం కోసం మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు ఏరియా సింగరేణి అధికారులతో కలిసి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సంఘ భవన నిర్మాణ కోసం చర్యలు చేపట్టం హర్షణీయమన్నారు. ఇందుకు గాను ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా సింగరేణి అధికారులు సలగల రమేష్, వెంకటేశ్వర్లు, మున్నూరుకాపు సంఘ మండల అధ్యక్ష,కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, నాయకులు కుర్రి నాగేశ్వరరావు, వలసాల వెంకటరామారావు, ఎడవల్లి వెంకటయ్య, స్థలదాత బేతంచర్ల వెంకటేశ్వర్లు, వీరయ్య, కర్ల వెంకన్న, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అమర సైనికులకు ఘన నివాళి

మణుగూరుటౌన్: పల్వామా సైనిక దాడిలో అమరులైన సైనికులకు భజరంగ్‌ధళ్, విశ్వహిందూపరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 14ను సైనిక దినంగా పాటించాలని కోరారు. అమరులైన సైనికులకు నివాళులర్పించాలన్నారు. యువత దేశ భవిష్యత్ కోసం ఆలోచించాలన్నారు. చేడు మార్గంలో నడిచి విదేశి సంస్కృతి సాంప్రదాయాలకు బానిక కాకుండా ఉండాలన్నారు. సంఘాల నేతలు నాగేశ్వరరావు, రామకృష్ణ, రవీందర్, వెంకటేశ్వరరావు, మల్లికార్జున్‌రావు, రామారావులు పాల్గొన్నారు.

చర్ల: సరిగ్గా నాలుగేళ్ల క్రితం జమ్మూ శ్రీనగర్ రహదారిలతో ఉగ్రమూకలు జరిపిన దాడిలో అమరులైన 43 మంది అమరులకు ఘనంగా నివాళర్పించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేసన్ ఆవరణలో చర్లలోని గురుదేవ్ విద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. అమరుల త్యాగం వృథా కాదని, వారి ఆశయ సాధన కోసం పాటుపడుదామని ప్రతిణబూనారు. కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరి ప్రసాద్ సీఆర్‌పీఎఫ్ అధికారులు, జవాన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు సారపాకలోని ఒక హృదయం స్వచ్ఛంద సేవాసంస్థలో ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం పుల్వామా అమర జవాన్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశరక్షణలో ప్రాణత్యాగాలు చేసిన అమర జవాన్ల సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మిట్టకంటి సంజీవరెడ్డి, కోఆర్డినేటర్ కడాలి నాగరాజు, కోశాధికారి పొన్నాల కవిత, పప్పుల జయ, జడ ప్రమీలరాణి, మహంకాళి వెంకటేశ్వర్లు, రవళి, రమేష్, సాలయ్య పాల్గొన్నారు.

పురవీధుల్లో 'సైక్లోథాన్'

ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ సూచనల మేరకు మంగళవారం సైక్లోథాన్(సైక్లింగ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా పీహెచ్‌సీలలో వైద్య సిబ్బంది ఆధ్వరయలో విద్యార్థుల సహకారంతో కార్యక్రమాలను చేపట్టారు. అందులో భాగంగా ప్లకార్డులతో ప్రదర్శనలు చేపట్టారు. సైకిల్ తొక్కుతూ వీధుల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. సైకిల్ తొక్కడం వంటి శారీరక శ్రమ వల్ల ఏర్పడే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



అశ్వారావుపేటరూరల్: ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు రాందాస్



మణుగూరురూరల్: హెల్త్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్, సిబ్బంది



చండ్రుగొండ: సైక్లింగ్ ప్రారంభిస్తున్న డాక్టర్ తనూజ



అన్నపురెడ్డిపల్లి: సైకిల్ ర్యాలీ చేస్తున్న సిబ్బంది



చర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

అశ్వాపురం: అశ్వాపురం ఎస్సైగా సురేష్ మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా ములకలపల్లి ఈయన అశ్వాపురంకు వచ్చారు. ఎస్సై సురేష్ మట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

డాక్టరేట్ గ్రహీతకు సన్మానం

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా పని చేస్తున్న వెల్లంకి రాగసుధకి గీతం యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నదుకు మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింథసిస్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ మాంటీ కాన్సర్ యాక్టివిటీ ఆఫ్ డ్రగ్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు భద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బోరు వేయించిన రేవంత్‌రెడ్డి

అశ్వాపురం: హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలో ఈ నెల 13న అరీఫా, రోష్నీ వృద్ధాశ్రమాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సందర్శించి వృద్ధులతో మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటి కోసం వృద్ధులు ఇబ్బంది పడకుండా ఆశ్రమంలో బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన 24 గంటల్లో వృద్ధాశ్రమంలో మంగళవారం రేవంత్‌రెడ్డి బోరు వేయించారు. వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షహనాజ్‌బేగం, వృద్ధులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

అశ్వారావుపేటరూరల్: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పాలన అందించడంలో విఫలమైందని అశ్వారావుపేట నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ డాక్టర్ బి.ప్రసాద్ విమర్శించారు. మండల కేంద్రంలో పార్టీ పిలుపు మేరకు మంగళవారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశాలల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగాలు, డబుల్ ఇళ్లు, పోడు పట్టాలు ఇవ్వకుండా కాలం వెల్లదీస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు మెట్టా వెంకటేష్, బండారు చంద్రశేఖర్, ఎస్‌వీటీ కొండ, నల్లపు శివకుమార్, ఎం.విజయ్ పాల్గొన్నారు.

అందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి

చండ్రుగొండ: గిరిజన, గిరిజనేతర తేడాలేకుండా పోడు సేద్యం చేస్తున్న పేదలందరికీ హక్కు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ వి.రవికుమార్‌కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ పార్టీ నాయకులు ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, తిరుమలయ్య పోడుదారులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్



ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అనుదీప్

ములకలపల్లి: శివపార్వతుల కల్యాణ వేడుకలకు రావలసిందిగా జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను ములకలపల్లి ఉమాపృథ్వీ రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ కోరింది. ఈ మేరకు మంగళవారం నూతన కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వానపత్రిక అందజేశారు. మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీన తొలిసారిగా నిర్వహించనున్న ఈ వేడుకలకు హాజరు కావాల్సిందిగా కలెక్టర్‌ను ఆహ్వానించారు. ఈసందర్భంగా శివరాత్రి పోస్టర్‌ను కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శివాలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, పువ్వాల మంగపతి, శనగపాటి సీతారాములు, డాక్టర్ కొమరయ్య, పుష్పాల చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నెలల వ్యవధిలో ముగ్గురు మృతి

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో 14 నెలల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, తండ్రి, కొడుకు మృతి చెందారు. గ్రామానికి చెందిన మల్టిపర్పస్ వర్కర్ యానాల రాజశేఖర్‌రెడ్డి గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. తండ్రి పాపిరెడ్డి కూడా గ్రామ పంచాయతీ కార్మికుడిగా పని చేస్తూ.. గత నెలలో మృతి చెందాడు. పాపిరెడ్డి భార్య గత ఏడాది క్రితం మృతి చెందింది.

పాపిరెడ్డికి ఇద్దరు కూతుర్లు, కొడుకు కాగా కూతుళ్లకు వివాహం అయింది. 14 నెలల వ్యవధిలో ముగ్గురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. రాజశేఖర్‌రెడ్డి మృతదేహానికి పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఎంపీటీసీ కమటం నరేష్, పంచాయతీ కార్యదర్శి సైదులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ, కార్మికులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు, టీజేఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు నివాళులు అర్పించారు.

ఎమ్మెల్యేను కలిసిన పలువురు

దమ్మపేట: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును పలు అధికారులు, ప్రజలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎమ్మెల్యేను ఆయన నివాసం తాటిసుబ్బన్నగూడెంలో, దమ్మపేట గ్రామం, కొత్తపేట కాలనీకు చెందిన యువకులు డ్రెయినేజీ సమస్యపై కలవగా.. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఇటీవలే అశ్వారావుపేట తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన విల్సన్ ఎమ్మెల్యేను కలవగా.. గుర్రాల చెరువు గ్రామంలో రేషన్ పాయింట్‌ను ఏర్పాటు చేయించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీబీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి టీబీ నివారణపై తీసుకుంటున్న చర్యలు గూర్చి తెలియజేశారు. అశ్వారావుపేట గుర్రాలచెరువు గ్రామానికి చెందిన మహిళలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారు. జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, డాక్టర్ మణిదీప్, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు పాల్గొన్నారు.

డైరీల ఆవిష్కరణ



క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరిస్తున్న దేవిడ్ రాజ్, తదితరులు

భద్రాచలం: తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌లు, డైరీలను ఐటీడీఏ ఏపీఓ జనరల్, గురుకులం ఇన్‌చార్జ్ ఆర్‌సీఓ డేవిడ్‌రాజ్ మంగళవారం ఆవిష్కరించారు. మంగళవారం తన చాంబర్‌లో ఆ సంఘ ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రిషికేష్ కుమార్, రీజినల్ అధ్యక్షుడు దేవదాస్, రాష్ట్ర మహిళా సంఘం ప్రతినిధి సునీత, సభ్యులు ఎస్.సరోజిని, బి సుజాత, పి.సునీత, మమత, అనసూర్య, రాంబాబు, గురుకులం సెల్ ఏవో నరేందర్ పాల్గొన్నారు.

ఏఎస్పీకి శుభాకాంక్షలు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఏఎస్పీ పంకజ్‌ను సోమవారం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. మహిళలకు రక్షణగా దిశ ఫౌండేషన్ ముందుంటోందని, తమకు అండగా పోలీస్ డిపార్ట్మెంట్ ఉండాలని ఏఎస్పీని కోరారు. ఎల్లవేళలా పోలీస్ శాఖ తోడుగా ఉంటుందని ఏఎస్పీ భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి, జిల్లా సెక్రటరీ నాగుల కుసుమ, జాయింట్ సెక్రటరీ ఇటుకల మాధవి, ఈసీ మెంబర్ శామీమ్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు..

అశ్వాపురం: ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే రేగాపై రేవంత్‌రెడ్డి నోటికి వచ్చినట్టు ఇష్టారాజ్యంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. రేగా కాంతారావు జోలికి వస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.

ముగిసిన ముత్యాలమ్మ జాతర



వినూత్న వేషధారణలో భక్తులు



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీరయ్య

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలో గోదావరి నదీ తీరాన ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవం మంగళవారం విజయవంతంగా ముగిసింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర ఈ ఏడాది తొమ్మిది రోజుల పాటు జరిగింది. ఆఖరి రోజు వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు అందజేసిన పట్టు చీరలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను నిర్వహించారు. భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన సినీ కోయ డాన్స్, కాళీమాత, కింగ్‌కాంగ్, రాక్షసి బొమ్మల ప్రత్యేక ఆకర్షణతో అమ్మవారి చివరి (తృతీయ) ఊరేగింపును చేపట్టారు. యువకులు ఆడవేశధారణతో అమ్మవారి గరిగెలను తలపై పెట్టుకుని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. రాత్రి సమయంలో నిర్వహించిన బాణాసంచా కాల్పులు ప్రజలను ఆహ్లాదపరిచాయి. జాతరకు సంబంధించి ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పత్యేక ఏర్పాట్లను చేయగా.. సీఐ దోమల రమేష్ పర్యవేక్షణలో ఎస్సైలు రవికుమార్, పదాల కేశవరావుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లను చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. దీని చుట్టుపక్కల ప్రజలు, విద్యార్థులు పనులపై తిరుగుతుంటారు. ఎత్తులో ఉన్నప్పటికీ దాని చుట్టూ ఎటువంటి ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో అనుకోని ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏంటని స్థానికులు వాపోతున్నారు.

– దుమ్ముగూడెం



ప్రశ్నించాల్సిన అధికారి: మోహన్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ, దుమ్ముగూడెం
ఫోన్ నంబర్: 94408 11554